www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 29 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## 'నాడు -నేడు' పనులపై సమీక్ష

**ప్రజాశక్తి-నెల్లూరు:** బడి ఈడు పిల్లల్లో ఏ ఒక్కరు కూడా బడి బయట ఉండకూడదని, అందరూ బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎంఇఒలు, సంబంధిత ఇంజనీరింగ్ అధి..కారులతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న మనబడి నాడు -నేడు అభివృద్ధి పనుల పురోగతి, గ్రాస్ ఎన్రోల్ మెంట్ రేషియో సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు రంగవర ప్రసాద్, అశోక్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, జిల్లా వొకేషనల్ అధికారి మధుబాబు పాల్గొన్నారు.

# 'జగనన్న విద్యాదీవెన' నిధులు జమ

**ప్రజాశక్తి-నెల్లూరు**

పేద కుటుంబాల్లో విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకుని, ఆయా కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. సోమవారం జగనన్న విద్యా దీవెన మూడో త్రైమాసిక నిధులు జమ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా, నగరి నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ హాలు నుంచి వర్చువల్ గా జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, జిల్లా స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. జెడ్పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ సిఎం పకటించిన నవరత్నాల్లో జగనన్న విద్యా దీవెన పథకం ఎంతో ముఖ్యమైందన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం వల్ల పేదరికంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాల్లోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందగలిగారని, తండ్రి స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాలను ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాకు సంబంధించి మొత్తం 46,031 మంది విద్యార్థులకు సుమారు రూ. 34.45 కోట్లను విద్యార్థుల తల్లుల ఖాతాలకు నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ పిఓ డాక్టర్ మంద రాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి ఉన్నారు.

మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

# అక్రమ అరెస్టులకు అదరం.. బెదరం..

## ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి - 'చలో మినగల్లు' భగ్నం

**ప్రజాశక్తి-నెల్లూరు**

ప్రజా సమస్యల పరిష్కారానికి చేసే పోరాటంలో పోలీసుల సహకారంతో అక్రమ కేసులు నమోదు చేయించడం.. హౌస్ అరెస్టులు చేయించడం.. వంటి అధికార పార్టీ చెందిన నాయకుల కుట్రలకు.. కుతంత్రాలకు తాము అదిరేది.. బెదిరేది లేదని.. ఏ మాత్రం తగ్గేదే లేదని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిడిపి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి 'చలో మినగల్లు' కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రయత్నంలో భాగంగా పోలీసులు రూరల్ ఎంఎల్ఎ కార్యాలయం వద్ద వారిద్దరిని అడ్డుకున్నారు. పోలీసుల చర్యలకు నిరసనగా రహదారిపై టిడిపి నాయకులు బైటాయించి ఆందోళన చేపట్టారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పోలీసులు న్యాయబద్ధంగా వ్యవహరించాలన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇటువంటి చర్యలకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి పోలీసులు అక్రమ అరెస్టులతో, అక్రమ కేసులతో, ప్రజా ఉద్యమాన్ని అడ్డుకోలేరన్నారు. విద్యార్థి దశ నుంచి అనేక అరెస్టులు, పోలీసు లాఠీల దెబ్బలు చూశానని, అవేమీ తనకు కొత్త కాదన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారన్నారు. రాష్ట్రంలో రానున్నది టిడిపి పాలన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇసుక ధర గతంలోలాగా అతి తక్కువ ధరకే వస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, జలదంకి సుధాకర్, తాటి వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు బీమినేని మురహరి, చేజర్ల మహేష్, బద్దెపూడి నరసింహ గిరి, క్లస్టర్ ఇంఛార్జ్ మన్నెం పెంచల నాయుడు, సాబీర్ ఖాన్, మన్నేపల్లి రఘు, సారంగం గున్నయ్య, షంషుద్దీన్, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, సురేంద్ర, అళహరి విజయ్, నెల్లూరు మురళీ నాయుడు, కటకం చైతన్య, యానాది రెడ్డి, కోటిరెడ్డి, యోగానందం, కనపర్తి గంగాధర్ ఉన్నారు.

బైఠాయించి నిరసన తెలుపుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేస్తున్న భ.ని.కా నేతలు

## సంక్షేమ బోర్డును కాపాడండి : భ.ని.కా

**ప్రజాశక్తి-నెల్లూరు**

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడాలని కోరుతూ రూరల్ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భవన నిర్మాణ కార్మిక సంఘం వినతి పత్రం అందజేసింది. సోమవారం రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్డు పొందిన ప్రతి కార్మికునికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కార్మికులకు శాశ్వత అయినటువంటి పథకాలను ఆపివేసి బోర్డును నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తోందన్నారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ టిడిపి హయాంలో భవన నిర్మాణ కార్మికుల పోరాటాలకు మద్దతు ఇచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మొండి వైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ అధ్యక్షులు ఎస్కె ఖలీల్, సిఐటియు నాయకులు బి నాగేశ్వర్ రెడ్డి.ఎం. మనీ.వై రంగయ్య, ఎం. సురేష్, టి కె బాజావలి. కిష్టమూర్తి,ఎస్ కె భాష, ఆర్ కుమార్.ఎస్ నందకుమార్.నాయకులు మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నెల్లూరు :** రాష్ట్రాన్ని రక్షించండి -దేశాన్ని కాపాడండి అనే నినాదంతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ చేపట్టిన బస్సు యాత్ర నేడు నెల్లూరుకు చేరుకుంటుందని సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ బస్సు జాతాను జయప్రదం చేయండి అని అంటూ ముద్రించిన వాల్ పోస్టర్లను ఆజాద్ సెంటర్లో ఆవిష్కరించారు. సిరాజ్ మాట్లాడుతూ మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణతోపాటు రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, టి గోపాల్, సిపిఐ నాయకులు లతీఫ్ అహ్మద్, వెంకటేశ్వర్లు, సర్తాజ్, హాజీ అలీ, షాకీర్, రసూల్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై

# 30 నుంచి సమరభేరి : సిపిఎం

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నెల్లూరు :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు సమరభేరి యాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కమిటీ ప్రకటించింది. సోమవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం జరిగింది. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అధిక ధరలను నియంత్రించాలన్నారు. పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు ఛార్జీలతో ముడిపెట్టి రద్దు చేసిన పింఛన్లు రేషన్ కార్డులు, అమ్మఒడి పథకాలను తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో విద్యుత్తు ఛార్జీల పెంపుదలకు నిరసనగా ఆగష్టు 28న చేసిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తిగా కరెంటు చార్జీలు తగ్గేవరకు పోరాడుతా మన్నారు. సెప్టెంబర్ 4న తేదీ భారీగా ప్రజలను సమీకరించి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. తక్షణమే పెంచిన కరెంటు చార్జీలను ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు,షేక్ మస్తాన్ బి, సూర్యనారాయణ,నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,కత్తి పద్మ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

# మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

**ప్రజాశక్తి -కందుకూరు :** ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కందుకూరు ఎస్ఇబి స్టేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అవ గాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఇబి అధికారుల తోపాటు ,కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ వారు, ప్రభుత్వ వైద్య అధికారి ఎం. డి. షాజుద్దీన్ , కళాశాల ప్రిన్సిపాల్ కదిరి. నాగేశ్వరావు , కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కందుకూరుసెబ్ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. మౌలాలి మాట్లాడారు. విద్యార్థులు, యువత గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. లేదంటే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. సెబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎంబిబి కాన్స్టేబుల్స్ పి. అన్నం రాజు,బి.వి. సుబ్బయ్య ఉన్నారు.

**పొదలకూరు :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎస్ఇబి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. సెబ్ ఇన్స్పెక్టర్ బి వెంకటరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్, సెబ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు, పోలీస్ శాఖ సిఐ సంగమేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు, సివిల్ సర్జన్ శివకష్ణ, సెబ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్మా చికిత్సపై అవగాహన

**ప్రజాశక్తి-కందుకూరు :** ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఒంగోలు ఉపాస్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్తోస్కోపీ, మోకాళ్ల చిప్పల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల ఆధ్వర్యంలో ఆత్రైటిస్, ప్లాస్మా థెరపీ, ఆపరేషన్ లేకుండా వెన్నుపూసకు చికిత్స వంటి వాటిపై పెద్ద బజారులోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో సోమవారం అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ మోకాళ్ల అరుగుదల మొదటి దశలో ఉన్న వారికి ఆపరేషన్ లేకుండా ప్లాస్మా థెరపీ ద్వారా చికిత్స అందించి మోకాలు నొప్పులు నయం చేయవచ్చని తెలిపారు. వెన్నుపూస సమస్య ఉన్నవారికి కూడా ఆపరేషన్ లేకుండా నెప్పి ఉన్న ప్రాంతంలో ఇంజక్షన్ ద్వారా వెన్నుపూస సమస్యను నివారించవచ్చునని తెలిపారు. ఆత్రైటిస్ ఉన్నవారు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే దానిని కూడా నివారించవచ్చునని తెలిపారు. అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేన వారి సందేహాలను నివత్తి చేశారు. అనంతరం డాక్టర్ ప్రకాష్ ను విపిజి గోల్డ్ షాప్ యజమాని వేముల సుకుమార్ గుప్తా, పార్థు గజమాలతో ఘనంగా సన్మానించారు. కోదండ రామాలయం ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకటసుబ్బారావు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు చీదేళ్ళ వేణుగోపాల్,చీఫ్ ఆర్గనైజర్ మోదడుగు వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, విశ్రాంత తహశీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మురుగు తొలగించరూ..

**ప్రజాశక్తి-కందుకూరు :** పట్టణంలోని మురుగు కాలవలు మురుగుతో నిండి వున్నాయి. రూరల్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న మురుగు కాలువ దుస్థితి అధ్వానంగా ఉంది. చెత్తాచెదారంతో మురుగు కాలువ నిండి, దోమలకు ఆవాసంగా మారిన పరిస్థితి. అసలే డెంగ్యూ ఉధతం కానున్న నేటి కాలంలో పట్టణంలో మురుగు కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ప్రజలు మున్సిపాలిటి బాధ్యులను కోరుతున్నారు.

## విరాళం అందజేత

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు పట్టణం గ్రామదేవత అంకమ్మ తల్లి దేవాలయం పున: నిర్మాణం లో భాగంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపుమేరకు భక్తులు విరాళాలను సమర్పిస్తున్నారు. సోమవారం నాగినేని ఈశ్వర వర ప్రసాదరావు భార్య ఉమామహేశ్వరి రూ 50,116 నగదును కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, విశ్రాంత ఎంపిడిఒలు మద్దిరాల వెంకటేశ్వర్లు, కోవూరు మాల కొండయ్య,పిడికిటి వెంకటేశ్వర్లు లకు సమర్పించారు. సాదినేని మనోహర్ భార్య సుకన్య రూ 6250 లు, సాధినేని సుధీర్ కుమార్ భార్య దివ్య రూ 6,250 లు,కొల్లూరి సుబ్బ రాములు భార్య వెంకట రమణమ్మ రూ 31,116 లు, పి శ్రీనివాసరెడ్డి ధర్మపత్ని అనుపమ రూ 5,116 లను సమర్పించారు.

## 'గడప గడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి-గుడ్లూరు :** రీ సర్వే చేసే సమయంలో తనకు రావాల్సిన 50 సెంట్లు పొలం ఇప్పించాలని గుడ్లూరు మండలం పరకంటిపాడులో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో సుబ్బరాయుడు అనే రైతు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి దష్టికి సోమవారం తీసుకొచ్చారు ఎంఎల్ఎ ఆధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వం సోమవారం జరిగింది ఎంఎల్ఎ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు ఉంటే తెలియజేయాలని గ్రామస్తుల్ని అడిగారు విరిగిపోయిన విద్యుత్తు స్తంభాలు స్థానంలో నూతన స్తంభాలు వేయాలని గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ సక్రమంగా అందజేయాలని మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని ఎంఎల్ఎ అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్, ఎంపిడిఒ, చంద్ర సేన్ ఉన్నారు.

## జనసేన నేతలపై అక్రమ కేసులు సరికాదు

**ప్రజాశక్తి -నెల్లూరు సిటీ**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే తమ నేతలపై తప్పుడు కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జి కిషోర్ పేర్కొన్నారు. జనసేన నేతలపై అక్రమంగా పెట్టిన కేసులకు వ్యతిరేకంగా నగరంలోని గాంధీ బొమ్మ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు అనంతరం కలెక్టర్, ఎఎస్పిలకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మినుగల్లు రీచ్‌లో అనుమతులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నారని, దీనిని జనసేన నేతలు వెళ్లి పరిశీలించారన్నారు. దీంతో వారిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా ఇసుక అక్రమ రవాణా ఆగలేదన్నారు. ఎన్నికేసులు పెట్టినా భయపడేదిలేదని, జనసేన పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఎండగడుతుందన్నారు. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు సిద్ధిర్, రాష్ట్ర కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి పాల్గొన్నారు.

# 'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

**ప్రజాశక్తి -నెల్లూరు**

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను నిశితంగా పరిశీలించి అర్జీ దారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసరమైన అర్జీలపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఇఒ చిరంజీవి ఉన్నారు.

**క్షేత్ర స్థాయిలోపరిష్కరించాలి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన 7 ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.

**ఎస్‌పి కార్యాలయంలో..** స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి నిర్వహించిన స్పందన కార్యక్రమానికి బాధితులనుంచి వినతులు వెల్లువెత్తాయి. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపుగా వంద వినతిపత్రాలను బాధితుల నుంచి పోలీసు అధికారులు స్వీకరించారు అడిషనల్ యస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్), డిఎస్పి, డిటిసి ఏఆర్ -డిఎస్పి, ఎస్‌బి సిఐ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**రెండో విడత కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలి**

పెద్దపవని గురుకుల కళాశాల విద్యార్థినులకు రెండో విడత కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఉన్నత విద్య మండలి అధికారులను కోరారు. జిల్లాలోని లింగసముద్రం మండలం, పెద్ద పవని గురుకుల కళాశాలకు చెందిన 37 మంది విద్యార్థినులకు ఇంజినీరింగ్ కోర్సులకు దరఖాస్తు చేయడంలో శ్రీకాళహస్తికి చెందిన ముప్పాళ్ళ రవి తప్పుదోవ పట్టించి ప్రయివేటు కళాశాలలకు దరఖాస్తు చేశాడని విద్యార్థులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు, కలెక్టర్ ఎదుట తమ గోడు వెళ్ళబోసుకున్నారు.సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్

## కాంగ్రెస్ ప్రచారం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 50 ఏళ్ల కిందటే చంద్రునిపై కాలు మోపడం జరిగిందని, ఇదేదో తన ఘనతగా ప్రధాని నరేంద్ర మోడీ చంద్రయాన్ -3 గురించి గొప్పగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపి చింతా మోహన్ విమర్శించారు. మండలంలో సోమవారం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించింది. సర్వేపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పూల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చింతా మోహన్ పాల్గొని మాట్లాడారు. స్సి సెల్ విభాగం నేతలు నాగరాజు, అంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

**తోటపల్లిగూడూరు :** రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించినట్లయిందని వైసిపి జిల్లా అధికార ప్రతినిధ, సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం కోవెరపాళెం పంచాయతీలో సోమవారం జగనన్న భూహక్కు భూసర్వే రీ సర్వే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారం భించిన అనంతరం సురేంద్ర బాబు మాట్లాడారు. విఆర్ఓ గుంటూరు సుబ్రహ్మణ్యం, సర్వేయర్ నయాజ్, మాజీ సర్పంచ్ తలమంచి రామయ్య, రైతులు ముత్యాలు సుధాకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

**ప్రజాశక్తి-నెల్లూరు :** కరెంటు బిల్లు బకాయిలు ఉన్నారంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకునే ఆన్ లైన్ ముఠాలు ఉన్నాయని, వాటి పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలకు ఎలా పాల్పడతున్నారో ఆయన వివరించారు.

## అక్రమ అరెస్టులపై ఆగ్రహం

**ప్రజాశక్తి -నెల్లూరు :** చలో మినగల్లు కార్యక్రమానికి వెళ్తున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీని వాసులురెడ్డి నీ పోలీసులు అడ్డుకున్నారు.. కార్యక్రమానికి అనుమతి లేదని హౌస్ అరెస్ట్ చేశారు.. దీనిపై కోటంరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వైసిపి నేతలు ప్రకతి సంపదల్ని దోచుకుంటున్నారని.. దాన్ని ప్రశ్నించేందుకు వెళ్తుంటే అడ్డుకుంటారా అని ఆయన మండిపడ్డారు..

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**గుడ్లూరు :** గుడ్లూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ లను సిపిఎం ప్రతినిధి బందం సోమవారం సందర్శించింది. సర్వే నెంబర్ 832లో గత మూడేళ్ల నుంచి 135మంది ఇళ్లు మంజూరు చేశారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న 17 ఇళ్ల నిర్మాణం కూడా నత్త నడకన సాగుతోంది. ఈ విషయమై లబ్ధిదారులతో సిపిఎం నాయకులు మాట్లాడారు . నీటి సౌకర్యం లేదు. కరెంటు లేదు.. 135 ఇళ్లకు గానూ 86 ఇళ్లకు నిధులు మంజూరు చేశారు. ఒక్క ఇంటికే బిల్లులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి రోజుకు 3డ్రమ్ములు నీరు సరఫరా చేస్తున్నారు. అవి సరిపోవడం లేదు. దీంతో ఆలస్యమవుతుందని లబ్ధిదారులు నాయకులకు వివరించారు. ప్రతి గహానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, కరెంటు సౌకర్యం కల్పించాలని, బ్యాంకర్లతో మాట్లాడి, 135గహాలకు నిధులు మంజూరు చేయాలని, ఎస్సీ,ఎస్టీ,బిసి లకు, ముందుగానే బిల్లులు ఇ వ్వా లని, సీపీఎం నేత లు జి వెంకటేశ్వర్లు , కొట్టే వెంకయ్య జి. స్టాలిన్,పి.నాగేశ్వరరావు జి రాజేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**నెల్లూరు:** జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెంట్రల్ , నెహ్రూ యువకేంద్రం , కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బుజబుజనెల్లూరు, శేషు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా యూత్ అధికారి డా.ఏ.మహేందర్ రెడ్డి మాట్లడారు. జిల్లా పి.యం.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పి.హెచ్.పి జిల్లా కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు.

## వెంకట నారాయణకు నివాళి

**ప్రజాశక్తి-కందుకూరు :** దళిత బహుజన నాయకుడు కట్టా వెంకట నారాయణ 9వ వర్ధంతి సభ సోమవారం స్థానిక విక్కిరాల పేట రోడ్డు లోని విజయ బాలాజీ కళ్యాణమండపం లో జరిగింది. సభలో మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకరావు మాదిగ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, పూలే భావజాలంతో సమాజ మార్పు కోసం కషి చేసిన వ్యక్తి కట్టా వెంకట నారాయణ అని కొనియాడారు. దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు నూకతోటి బాబురావుతోపాటు సభకు జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇంకా సామాజిక వేత్త బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. గేరాచిరంజీవి, వి.వి.శేషయ్య, పాలడుగు రమేష్, ఎద్దు శశి కాంత్ భూషణం, అల్లు వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, పోకూరి కోటయ్య, దగ్గుమాటి కోటయ్య, కె.సుజాత, బిరుదులు సంధ్యారాణి ఉన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు :** అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం నగరంలోని రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో కలిసిన సిఐటియు , అంగన్‌వాడీ కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న వేతనం కన్నా అదనపు వేతనం అందించాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు పరచాలని, విజిట్ల పేరుతొ స్థానిక రాజకీయ నాయకుల జోక్యం ఆపాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ అందించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, శ్రామిక మహిళ షేక్ షాహినాబేగం, అంగన్వాడీ జిల్లా నాయకులు టి సంపూర్ణ ,కుమారి సభ్యులు భగవతి, శ్రీలక్ష్మీ,ఖమర్ జాన్ పాల్గొన్నారు.



## కందుకూరులో 'మహాశక్తి'

**ప్రజాశక్తి-కందుకూరు :** టిడిపి పిలుపు మేరకు మహాశక్తి కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో కందుకూరు పట్టణంలోని 31 వార్డులో సోమవారం నిర్వహించారు. మహిళా నేతలు వార్డులోని ప్రతి ఇంటింటా తిరుగుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆడపడుచుల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం లోని అంశాలను కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు షేక్ రఫీ, వడ్డెళ్ల రవిచంద్ర, జమ్మూ వెంకట చైతన్య, గుమ్మ శివ, చుంచు వేణు, చెడిపోయిన వెంకట సాయి, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, మహిళా నాయకులు కల్లూరి శైలజ, తుమాటి లక్ష్మి, అత్తంటి శ్రీలక్ష్మి, పిడికిటి లక్ష్మి, షేక్. రసూల్ భీ, ఇత్తడి శ్యామల, రావి సరిత ఉన్నారు.

## ఓటరు జాబితా సవరణపై సూచనలు

**ప్రజాశక్తి -నెల్లూరు :** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఎన్నికల అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి ఈఇఆర్‌ఒలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జాగ్రత్తగా చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటారని సున్నితంగా హెచ్చరించారు. ఎన్నికల అధికారులు ఫామ్ సెవెన్ సేకరించడం పూర్తిచేయాలని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డిఆర్ఒ వెంకటనారాయణమ్మ, ఎలక్షన్ డీటీ ఆషర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఆరోగ్య మిత్రగా శివ ప్రసాద్

**ప్రజాశక్తి -నెల్లూరు :** జూలై నెలకు ఉత్తమ ఆరోగ్యమిత్రగా నెల్లూరు అర్బన్ లో పని చేస్తున్న బి. శివ ప్రసాద్ కు ప్రశంసాపత్రం, రూ. 5 వేల చెక్కును కలెక్టర్ ఎం హరి నారాయణన్ తిక్కన ప్రాంగణం లో సోమవారం అందజేసారు.ప్రతి నెల ఒక ఆరోగ్య మిత్ర ను ఉత్తమ ఆరోగ్య మిత్ర గా ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంపిక చేస్తారు. ఎంపికైన ఆరోగ్య మిత్ర కు సర్టిఫికెట్,5 వేల రూపాయల నగదు అందజేస్తారు. జిల్లాలో బి. శివ ప్రసాద్ ను ఎంపిక చేయడంతో ఆయనకు కలెక్టర్ ద్వారా అందజేసారు. ఆరోగ్య శ్రీహెల్త్ కేర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ డా.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి : సిపిఎం

**ప్రజాశక్తి -నెల్లూరు :** స్థానిక 23 వ డివిజన్ బందావన కాలనీ ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని స్థానిక సిపిఎం నేతలు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రోడ్ల కమిటీ నాయకులు వీర్ల శ్రీనివాసులు మాట్లాడారు. మహిళ నాయకురాలు షాహినా బేగం, బాధిత ప్రజలు పాల్గొన్నారు.



## 'తెలుగు భాష- గిడుగు వారి కృషి'పై సదస్సు

**ప్రజాశక్తి-కావలి :** తెలుగు భాష పండుగ వారోత్సవాల సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి గారి జయంతిని పురస్కరించుకొని కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో సోమవారం 'తెలుగు భాష - గిడుగు వారి కృషి'పై అంశంపై అతిథి ప్రసంగించారు. దీనికి ముఖ్యఅతిథిగా జవహర్ భారతి డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు శాఖాధిపతి వి.వెంకయ్య విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆర్ మాల్యాద్రి అధ్యక్షత వహించగా, డాక్టర్ జె కృష్ణ ప్రసాద్ బాబు, పి.వసంతరావు, పి.నాగేశ్వర రావు ప్రసంగించారు. కార్యక్రమం తెలుగు భాష శాఖ అధిపతి పురిమిట్ల నారాయణ ప్రార్థన గీతంతో ప్రారంభమై, తాటిపర్తి హరికృష్ణ వందన సమర్పణతో ముగిసింది.

## పాఠశాలల అభివృద్ధికి ఆర్థికసాయం

**ప్రజాశక్తి-బిట్రగుంట :** విశ్వనాథ రావుపేట పంచాయతీలోని జెడిపి బాలుర, బాలికల పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలుస్తుండడంతో సమస్య తీర్చేందుకు సోమవారం పలువురు ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు రూ.10వేలు, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు పాటిల సుజాత, సర్పంచ్ గంధం మంజుల, మండల ఉపాధ్యక్షులు మద్దిబోయిన పద్మమ్మ, ఎంపిటిసి ఎస్ సుందర్ రాజ్, వార్డు సభ్యులు బొంత సుధీర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రాఘవ్ రూ.5వేలు, ఉపాధ్యాయురాలు రూ.2వేలు చొప్పున ఆర్థికసాయాన్ని పాఠశాలకు అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుండలు ఏర్పాటు

**ప్రజాశక్తి-వరికుంటపాడు :** మండలంలోని తూర్పు బోయమడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ నేతృత్వంలో తాగునీటి కుండలను సోమవారం ఏర్పాటు చేశారు. వైద్యశాలకు వచ్చే రోగులకు నీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసినట్లు ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ తెలిపారు. అలాగే రోగుల అవసరాలను గుర్తించి వితరణ సాయం అందించే ఉద్దేశంతో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఈసీమెంబర్ సూర్యనారాయణ, వైద్యాధికారిణి కరిష్మా, సిబ్బంది పాల్గొన్నారు.

## బుడగుంటలో అన్నదానం

**ప్రజాశక్తి-కావలి :** మాజీ సీనియర్ కౌన్సిలర్, జిల్లా వైసిపి కార్యదర్శి, జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు తండ్రి గంధం.పిచ్చయ్య వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సోమవారం బుడగుంట గిరిజన ప్రాంతంలో 100 మందికి పైగా గిరిజనులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నేటి దాత గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ సభ్యులు ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, ఎమ్ అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, షేక్ షఫీ పాల్గొన్నారు.

## సీలింగ్ ఫ్యాన్ అందజేత

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :** పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పంట పేట ప్రాంతంలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా 20 కుర్చీలు, ఒక బ్లాక్ బోర్డు, సీలింగ్ ఫ్యాన్‌ను అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మెంటా వెంకటేశ్వర్లు, సెక్రటరీ సున్నా సంతోష్ కుమార్, ట్రెజరర్ సోమిశెట్టి కిరణ్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## విద్యార్థులకు స్విమ్మింగ్ పోటీలు

**ప్రజాశక్తి-కావలి :** విశ్వోదయ డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఆటల పోటీలలో భాగంగా జవహర్ భారతిలో సోమవారం వివిధ పాఠశాలల విద్యార్థులకు స్విమ్మింగ్ (ఈత) పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టర్ డి.విజయ కుమార్ రెడ్డి, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, ప్రిన్సిపాల్ ఇంచార్జ్ ఆర్.మాల్యాద్రి, కార్యనిర్వాహకులు పి.ప్రసాద్ రెడ్డి పి.డి, మణికంఠ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## భోజన ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి :** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం "స్పందన" అర్జీదారులకు మజ్జిగ, భోజనపొట్లాలు, మంచినీటి సీసాలు ఉచితంగా పంపిణీ చేశారు. తన తండ్రి "గంధం పిచ్చయ్య" వర్ధంతి సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించారు. గంధం ప్రసన్నాంజనేయులు, దాసారు రవిప్రకాష్, మంగళగిరి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## 197మందికి 'కాకర్ల' వైద్య సేవలు

**ప్రజాశక్తి-ఉదయగిరి :** ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో 97వ రోజు సోమవారం 197 మందికి ఉచిత సేవలు ఉచిత మందులు అందించారు. వింజమూరు మండలం చింతలపాలెం రామాలయం వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి 110 మంది గ్రామస్తుల డాక్టర్ వివిధ ఆరోగ్య సమస్యలతో పాటు 87మంది కంటి చూపు సమస్యలను వైద్య పరీక్షలు నిర్వహించి మొత్తం 197 మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు వైద్య శిబిరాన్ని సందర్శించి ఎన్.టి.ఆర్ సంజీవని ఆరోగ్య రథంతో అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలపై చర్చించి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో పేదరిక నిర్మూలన, మహిళ అభివృద్ధి అన్ని వర్గాల సమస్యలు జరుగుతుందని గ్రామస్తులకు వివరించారు. 125వ రోజు అన్నా క్యాంటీన్ లో 625మంది ఆకలిని తీర్చుకున్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-కావలి రూరల్ :** యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రుద్రకోట గ్రామంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీం సేవియర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సేవియర్స్ మహిళ విభాగం కన్వీనర్ కీర్తిప్రియ విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు, సాధారణ ఆరోగ్యం ఉన్న వారందరూ రక్తదానానికి అర్హులే అని ఆమె పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీం సేవియర్స్ ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు, సిబ్బంది, గ్రామ యువకులు రక్తదానం చేయగా, 100 మందికి రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారాయణరెడ్డి, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ ఎ వి హనుమకుమార్, అధ్యాపకులు శివకుమార్‌రెడ్డి, టీం సేవియర్స్ సభ్యులు రమణ సుందర్, శ్రేష్ఠ, మణికంఠ, సుశీల్ పాల్గొన్నారు.

## రుద్రకోటలో 'పల్లెపల్లెకు పసుపులేటి'

**ప్రజాశక్తి-కావలి రూరల్ :** పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తలపెట్టిన పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. సోమవారం మండలంలోని రుద్రకోట గ్రామంలో స్థానికులు పెద్ద ఎత్తున పసుపులేటి సుధాకర్‌కు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి వక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పల్లె పల్లెకు పసుపులేటి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తామని పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని పసుపులేటి సుధాకర్ అన్నారు. పసుపులేటి వెంకటేశ్వర్లు, పేనుకొండయ్య గౌడ్, అరుణ్, గ్రామస్తులు, పసుపులేటి అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న టిప్పర్ ఒకరు దుర్మరణం

**ప్రజాశక్తి-కోవూరు :** మోటార్‌బైక్‌ను టిప్పర్ ఢీకొనడంతో మహిళ దుర్మరణం చెందింది. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన కోవూరు మండల పరిధిలోని లారీ యార్డు నేషనల్ హైవే సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... నెల్లూరు నుంచి దగదర్తి మండలం, బొడుగులపాడుకు బైక్‌పై రమేష్, సునీతలు వెళుతున్నారు. వెనుక నుంచి అతివేగంగా వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొంది. దీంతో కింద పడిన సునీత(25) అక్కడికక్కడే మృతిచెందింది. వెంటనే టిప్పర్‌ను ఆపకుండా వెళ్లిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన రమేష్‌ను నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలు సునీతను పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నవరత్నాలతో సంక్షేమ వెలుగులు : మేకపాటి

మేనిఫెస్టోను అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాశక్తి-సీతారామపురం**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అయ్యవారి పల్లి సచివాలయం పరిధిలోని పొలంగారి పల్లి, దేవిశెట్టిపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి, బుక్ లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. పనితీరు ప్రభుత్వ పనితీరు సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ, ప్రస్తుత ప్రభుత్వ పాలనలోని వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని, గతంలో టిడిపి జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు అందేవని గుర్తు చేస్తూ, ప్రస్తుతం తమ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలిపారు. చంద్రబాబు మాదిరిగా ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేయకుండా మేనిఫెస్టోలోని హామీలను 98 శాతానికి పైగా వైసిపి ప్రభుత్వం నేరవేర్చిందన్నారు. విద్యతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని నమ్మి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు నష్టాల్లో ఉన్నాయని తన ఎల్లో మీడియాలో ఫేక్ వార్తలు రాయించి వాటిని ప్రజలు నమ్మారనే అభిప్రాయానికి రాగానే తన తాబేదారులకు కారు చౌకగా కట్టబెట్టిన దౌర్భాగ్యపు చరిత్ర చంద్రబాబుది అని విమర్శించారు. రాష్ట్రంలో నాలుగు పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లు, ఇతర పరిశ్రమల నిర్మాణం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు చర్యలు చేపడుతు న్నారని వివరించారు. గతంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు ఎక్కువగా ఇవ్వకూడదని చంద్రబాబు నాయుడు హేళనగా మాట్లాడారని ప్రస్తుతం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడమే కాకుండా జీతాలు పెంచి న్యాయం చేశారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, వైసిపి నాయకులు బసిరెడ్డి తిరుమలరెడ్డి, రేనాటి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి : సిపిఎం

**ప్రజాశక్తి-ఉదయగిరి :** లక్షల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో పలు సమస్యలపై మండల కమిటీ సభ్యులతో తహశీల్దార్ జగదీష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ భూములను కొంతమంది దళారులు ఆక్రమించి లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోక పోవడంతో మరింతగా అక్రమాలు జరుగుతున్నాయని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అట్టివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్మికులకు రావాల్సిన వేతనాలను చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పట్టణంలో సైడ్ కాలువ లేక వర్షపు నీరు మురికి నీరు రోడ్లపై ప్రవహించి ఇండ్లలోకి వస్తున్నాయని వెంటనే చర్య తీసుకొని కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి సైడ్‌కాలువలు నిర్మించాలన్నారు. రెండు మూడు రోజులు గడుస్తున్న రాణి పంచాయతీ నీటిని రెండు రోజులకు ఒకసారి వచ్చేలా చర్యలు చేపట్టి నేటి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పందిళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డికి సత్కారం

**ప్రజాశక్తి-నెల్లూరు:** వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మందల వెంకటశేషయ్య, ఇతర ముఖ్య నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. వైసిపి జిల్లా అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికవడం సంతోషంగా ఉందని పార్టీ నాయకులన్నారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# "కాలంపై కవాతు" పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం "కాలంపై కవాతు" పుస్తకావిష్కరణ నిర్వహించారు. కావలి రవి నర్సింగ్ హోమ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో కావలి జనవిజ్ఞాన వేదిక సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, మహిళాసంఘ ప్రతినిధులు, మేధావులు పుస్తక ప్రియులు విచ్చేశారు. ప్రజాశక్తి దినపత్రిక సబ్ ఎడిటర్‌గా, జర్నలిజం స్కూల్ ప్రిన్సిపల్‌గా సేవలు చేసిన సిపిఎం నాయకులు, ప్రముఖ ప్రజాకవి, రచయిత ఉన్నం వెంకటేశ్వర్లు (వి.వి) రచించిన "కాలంపై కవాతు" కవితాలోచనం పుస్తకాన్ని జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కాలంపై కవాతు' పుస్తకంలోని ప్రతి కవితా వెంకటేశ్వర్లుకు ఉన్న సామాజిక సమస్యలపై ఆవేదనను వ్యక్తపరచడమే గాక, ఆయా సమస్యల పరిష్కారం కోసం మానవత, సమతా భావాలతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని గురించి హెచ్చరిస్తుందన్నారు. ప్రకృతి పరిణామం వల్లే సమాజ పరిణామానికి సహజ క్రమం ఒకటుంటుందని తెలిపారు. చైతన్యవంతమైన మానవ జోక్యం దానిని వేగిరం చేస్తుందని, వర్గ పోరాటాన్ని ఇరుసుగా గుర్తించడం అవసరమని రచయిత స్పష్టంగా చెప్పినట్లుంటుందన్నారు. శ్రామికజనం ఆకలితో చావనైనా చావాలి.. లేక తిరగబడి అధికారం గెలవాలి.. అని ఈ పుస్తకం తెగేసి చెపుతుందని తెలియజేవారు. ఎంగిలాకు సవాల్, రూపాయి కలవరింతలు, నడుస్తున్న భారతం, ఆయుధం కావడమే ఆమెకు భద్రత, ప్రశ్నల పద్మవ్యూహం, కులము కూలీ సంపద, శీలం వంటి కవితలను ఉదహరించారు. డాక్టర్ రవికుమార్ పుస్తకావిష్కరణ కర్త ప్రతి ఒక్కరూ "కాలంపై కవాతు" పుస్తకాన్ని కొని చదివి రచయిత సందేశాన్ని ఆచరణలో చూపాలని, హరినారపరెడ్డి రచయిత తరుపున ప్రతినిధిగా, జెవివి కార్యవర్గ సభ్యులుగా సభా బాధ్యతను స్వీకరిస్తూ మాట్లాడారు. రెడ్‌క్రాస్ చైర్మన్ రవి ప్రకాష్, సిపిఎం నేతలు టి.మాల్యాద్రి, పెంచలయ్య, కాలేషా, చవేరా ప్రొపరైటర్ చన్నా వెంకట్రామయ్య, మొగల్ సలీమ్, సి.శారద, జె.వి.వి. కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, టి.సుబ్బ రాయశర్మ, కందికట్టు నారాయణ, షేక్.ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఒపై ఆరోపణలు తగవు : ఫ్యాప్టో

**ప్రజాశక్తి-సీతారామపురం**

సీతారామపురం మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీపై ఓ దినపత్రికలో వచ్చిన నిరాధార ఆరోపణలను మండల ఫ్యాప్టో నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ ఓ దినపత్రికలో ఎంఇఒ మస్తాన్ వలీకి వ్యతిరేకంగా రెగ్యులర్ ఉద్యోగానికి చుట్టపు చూపు అనే కథనాన్ని ప్రచురించిన వార్త పూర్తిగా అభూత కల్పనని తెలిపారు. వర్క్ ఇస్ గాడ్ అనే నినాదాన్ని పూర్తిగా నమ్మి ఆచరణలో సాధ్యపరుస్తున్న ఎంఇఒ మస్తాన్ వలీ తన విధి నిర్వహణలో కచ్చితత్వం పాటిస్తారని తెలిపారు. సమయానికి తన కార్యాలయానికి చేరుకొని నిరంతరం మండలంలో ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్న భోజనాన్ని పరివేక్షిస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తూ అందరితో మమేకంగా ఉంటూ పని వేళలు ముగిసే వరకు విధులను సక్రమంగా నిర్వహిస్తారని తెలిపారు. నిబద్ధతతో పారదర్శకంగా విధులు నిర్వహించే ఎంఇఒ మస్తాన్‌వలీపై నిరాధార ఆరోపణలు తగవని ఫ్యాప్టో నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ అప్పన ఏడుకొండలు, సీనియర్ నాయకులు ఎడమ తిరుపతయ్య, పిసిఎం కొండయ్య, ఎ.ప్రసాద్, కె.రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' సమస్యలను పరిష్కరించండి

**ప్రజాశక్తి-కావలి రూరల్**

ఆర్‌డిఒకు వినతినిస్తున్న వ్యకాసం నాయకులు

కావలి మండల పరిధిలోని ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ శీనా నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పనులు లేక కడు ఇబ్బందులు పడుతున్నారని ఉన్న ఉపాధి హామీ పనులు కూడా అనేక సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని, 9 వారాలు 10 వారాలు పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే జమ చేయాలని, మెట్లు సిస్టమ్‌ను పునరుద్ధరించాలని, పే స్లిప్పులు పనిముట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలని, ఎఫ్ఎలపై పనిభారం తగ్గించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులు ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యకాసం మండల అధ్యక్షులు వేముల సీతారామయ్య, కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వివరాలను నమోదు చేయండి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

మండలంలోని అనేకమంది రైతులు వారి ఖాతాలో నేషనల్ ఖాతాలో ఉన్నందున ప్రభుత్వం నుంచి రావాల్సిన రైతులకు లభించడం లేదని రైతు భరోసా కూడా అందడం లేదని ఎపి రైతుసంఘం నాయకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయం లో స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గంట లక్ష్మీపతి, లక్కు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయం అందాలంటే రెవెన్యూ రికార్డులో సక్రమంగా రైతులు వివరాలు నమోదు కావాలన్నారు. అప్పుడు మాత్రమే రైతులకు భరోసా ఉంటుందని తెలిపారు. ఇటువంటి భూమి యాజమాన్యం హక్కులు ఎప్పటికప్పుడు సరిదిద్దే విధంగా ఉండాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరినట్లు తెలియజేశారు. ఆత్మకూరు తహశీల్దార్ లక్ష్మీనరసింహ స్పందించి రికార్డులను సరి చేస్తామని రైతు సంఘం నాయకులకు హామీనిచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా నేషనల్ హైవే 67వ రోడ్డు విస్తరించే సమయంలో సుమారు 50 మంది రైతులకు సంబంధించిన పొలాలను భూసేకరణ ద్వారా తీసుకుని ఉన్నారని 10 నెలల క్రితం సర్వే జరిపి కూడా సర్వే రికార్డును కానీ మ్యాపులు కానీ ఇంతవరకు రైతులకు అందజేయలేదని వాటిని సత్వరమే అందించాలని తహశీల్దార్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణమోహన్, చర్లో సుబ్బరామిరెడ్డి, తదితరులున్నారు.

## న్యాయ విచారణ జరిపించాలి

**ప్రజాశక్తి-కావలి**

బోగోలు మండలంలోని భూ కుంభకోణాలపై న్యాయ విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించి,బోగోలులోని భూకుంభ కోణాలు బయట పెట్టాలని వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ బోగోలు మండలంలోని తహశీల్దార్ ఆఫీస్ నుంచి, గంగ తిప్ప ఎర్ర కండ్రిక భూములు అన్ని కూడా బినామీ పేర్ల మీద కబ్జా చేసి అమ్ముకుంటున్నది తహశీల్దార్లే అని తెలిపారు. కండ్రిక భూముల తారుమారుల్లో కూడా తహశీల్దార్ పాత్ర ఎక్కువగా ఉందని తెలియజేశారు. సర్వే నెంబర్ 542లో మూడున్నర ఎకరా లలితమ్మ తహశీల్దార్‌గా ఉన్న సమయంలో తన బంధువుల పేరుపై పాసుపుస్తకాలు తీసుకొని ప్రభుత్వ భూమికి మిలటరీ అని చెప్పి యుద్ధ ప్రాతిపదికన పాసుపుస్తకాలు పట్టాలిచ్చి రియల్ ఎస్టేట్ వారికి రూ.40లక్షలకు అమ్ముకున్నారని తెలిపారు. అలాగే సర్వే నంబర్ 54 లో 35 ఎకరాలు బిట్రగుంట పద్మావతి పేరుపై అడంగల్, 1బి ఇచ్చారని తెలిపారు. 2016లో స్థానిక తిప్ప పోలీస్ స్టేషన్లో తహశీల్దారుపై కేసు కట్టారని, అలాగే ఇప్పుడు ఎర్ర కండ్రికలో 161 ఎకరాలు 10 రోజులు కిందట కొండూరు సుహాసిని పేరుపై ఆరు ఎకరాలు ఉన్నప్పటికీ ఎవరు ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేశారో తెలీక 161 ఎకరాలను జెసిబిలు పెట్టి చదును చేశారన్నారు. సర్వే నెంబర్ 935,936 వివిధ భిన్నాల్లో 161 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇనాందారులు అని కూడా ఉందన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు జరుగుమల్లి విజయరత్నం, రమణయ్య, తదితరులున్నారు.

## మహిళా సాధికారతే టిడిపి లక్ష్యం

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మహిళలు అన్ని రంగాలలో రాణించి వారు మహారాణిలిలా వెలిగేలా చూడడమే టిడిపి లక్ష్యమని మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మహిళలకు సంపూర్ణ ధైర్యాన్ని నింపి వారి మనోభావాలను చైతన్య పరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలందరూ టిడిపి రూపొందించిన మేనిఫెస్టోర్‌ను చదివి అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలులు ఆవుల అరుణ, మాగంటి శాంతమ్మ, సౌభాగ్యమ్మ, పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరికుంటపాడు మండల తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ, బిసిసెల్ అధ్యక్షుడు మానం కొండల రావు, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు తాతపూడి లాభాన్, సీనియర్ టిడిపి నాయకుడు నందిపాటి ఆరోను, పలు గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పందిటి సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో రాజకీయంగా ఎస్సీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎస్‌సిల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ గౌరవాధ్యక్షులు కాకి శ్రీనివాసులు, బద్దెపూడి వెంకట్రావు, పలిగిలి వెంకటరమణయ్య, తాటిపర్తి రఘురామ్, దగ్గవోలు రాజు, ఎస్‌కే రియాజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌కు అభినందనలు

**ప్రజాశక్తి-సీతారామపురం**

మారంరెడ్డి పల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన రామిశెట్టి తిరుపతయ్యను సోమవారం సొసైటీ కార్యాలయంలో చిన్ననాగంపల్లి వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, మేరం రామయ్య, సుందరం కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆదినారాయణరావు, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ మండలంలోని రైతుల అభివృద్ధికి సొసైటీ ద్వారా సహాయ సహకారాలు అందించాలని సొసైటీ చైర్మన్ పదవికి వన్నె తీసుకురావాలని వారు కోరారు.

# దస్తగిరి అహ్మద్‌కు ఘన సన్మానం



**ప్రజాశక్తి-ఉదయగిరి :** జిల్లా వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన షేక్ దస్తగిరి అహ్మద్‌ను నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక షాదీమంజిల్‌లో జరుగుతున్న సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని ఆదరిస్తామన్నారు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని చేతల్లో చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో గడపగడపకు అనుహస్పందన వస్తుందని ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా తనను ఆదరిస్తున్నారన్నారని, నియోజకవర్గ అభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే సాధ్యమన్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరిలో ప్రజలు చైతన్యవంతులు కావాలంటే చదివే మార్గమని గ్రహించి అనేక పాఠశాలలకు సొంత నిధులు వెచ్చించి పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. ఈ మెట్టప్రాంతం రాజకీయంగా చైతన్యవంతమైన ప్రాంతమని, ఇక్కడ ప్రజలు మేకపాటి కుటుంబాన్ని ఆదరించడం సంతోషదాయ కమన్నారు. జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, జెవివి నాయకులు రామిరెడ్డి యువ నాయకులు షర్ఫుద్దీన్, సర్పంచులు కల్లూరు వెంకటేశ్వర రెడ్డి, కొల్లుబోయిన కృష్ణ, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సుభాని, నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య, మార్కెట్ సుభాని, షేక్ సలీం, రియాజ్, పెంచలయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసాద్, బాల గురవయ్య పాల్గొన్నారు.

## ఆహార పొట్లాలు అందజేత

**ప్రజాశక్తి-బిట్రగుంట :** స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో సోమవారం ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్.కె.రబీనా సుల్తానా వారి ఆధ్వర్యంలో ఎస్.కె.బాషా సహకారంతో అనాథలకు అన్నం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ సహాయ సాకారంతో అనాథలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కే భాషా, మైనార్టీ నాయకులు జహీర్ భాషా, ఆఫ్రిద్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# 'గడపగడపకు మనప్రభుత్వం'

**ప్రజాశక్తి-కావలి :** స్థానిక 1వార్డు పరిధిలోని మద్దూరుపాడులో సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వేణుగోపాల్, రమణమ్మ, పులి రజిని, పులి చక్రపాణి, స్కైలాబ్ రావు, మాకన వెంకయ్య, వైసీపీ నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కుందుర్తిశ్రీనివాసులు, కామయ్య, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, సురే మదన్ మోహన్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, అయ్యవారు శ్రీనివాసులు రెడ్డి, జంపాని రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలను విడనాడాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :** మాదకద్రవ్యాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు లోనైతే భవిష్యత్తు అధోగతి అవుతుందని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ నయనతార అన్నారు. సోమవారం సెబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ఎపి లక్ష్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ వెస్ట్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సబ్ అధికారులు అవగాహన కల్పించారు. ఎంఇఒ- 2 చలపతి, పాఠశాల హెచ్‌ఎం షేక్ ఫయాజుద్దీన్, సెబ్ ఎస్ఐ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఆందోళన

**ప్రజాశక్తి-అనంతసాగరం**

మండలంలోని పడమటి కంభంపాడు ఇసుకరీచ్ వద్ద టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణాను ఆపాలని రీచ్ వద్దకు వెళుతున్న టిడిపి నేతలను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా జరిపి కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నారన్నారు. దొంగ బిల్లులతో ఇసుక రవాణా జరుపుతున్న పోలీసుల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణాతో వచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్తుందోనని ఇకనైనా అక్రమ ఇసుక రవాణా ఆపాలని డిమాండ్ చేశారు. పెన్నా నదిలో 20 అడుగుల లోతు గోతులు ఏర్పడడంతో పరివాహ ప్రాంతానికి ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. లక్ష్మీరెడ్డి ప్రసాద్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సంగం** ఇసుక రీచ్ వద్ద ధర్నా చేసేందుకు వెళ్తున్న టిడిపి నాయకులను స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద పోలీసులు ముందస్తు గానే అదుపులోకి తీసుకున్నారు. దుకాణం ముందున్న టిడిపి నాయకులను బలవంతంగా లాక్కెళ్లి జీపులోకి ఎక్కించి పోలీసు స్టేషన్‌కి తరలించారు. తమను ఎందుకు అదుపులోకి తీసుకుంటున్నారని టిడిపి నాయకులు పోలీస్‌లను ప్రశ్నించారు. ఈ క్రమంలో టిడిపి నాయకులకు పోలీస్‌లకు మధ్య తీవ్రంగా వాగ్వివాదం చోటుచేసుకుంది. దాంతో సంగంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అనంతరం ఇసుక రీచ్ వద్దకు అప్పటికే చేరుకున్న టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంజులను రీచ్ లోపలికి వెళ్లకుండా అడ్డుకుని మహిళా పోలీస్ సహాయంతో జీప్‌లోకి ఎక్కించారు. టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, షేక్ బాబు, రసూల్, విజయకృష్ణా రెడ్డి, కిష్టయ్య, ఉక్కాల శ్రీనివాసులు, కృష్ణ పాల్గొన్నారు.

**మాలేపాటి హౌస్ అరెస్ట్**

**ప్రజాశక్తి-కావలి :** కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ని సోమవారం నెల్లూరులోని వారి స్వగృహంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. చలో మినగల్లు కార్యక్రమానికి బయల్దేరుతున్న నేపథ్యంలో పోలీసులు ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి, బయటకు రాకుండా కట్టుదిట్టం చేశారు.


**మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు**
**E.P.No.13/2022**
**O.S.No.35/2018**

రావల వెంకటేశ్వర్లు - D.H.R.
Vs
గంగవరపు వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వర రెడ్డి - J.Dr

**వేలం ప్రకటన**

పై నెంబరు ఇ.పి.లో ఈ క్రింది షెడ్యూలు దాఖలా తాలూకు జెడిఆర్ స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు **తే25-09-2023 దిన ఉదయం గం॥ 10.30 నిమిషముల** నుండి బహిరంగ వేలం జరుపుతురు. కావున ఆసక్తిగల వారు పై తేదీన శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని వేలంలో పాట పాడుకోవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

**షెడ్యూలు**

పాత ప్రకాశం జిల్లా, పాత మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు డి. రిజిస్ట్రేషన్, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్, కందుకూరు రెవెన్యూ మండలం, ఓగూరు గ్రామ పంచాయితీ, ఓగూరు గ్రామం, **సర్వే నెం.260/2, విస్తీర్ణం య.0.54 సెంట్లు** భూమికి **హద్దులు: తూర్పు:** గంగవరపు వెంకటేశ్వర్లు పొలం,. **దక్షిణం:** గంగవరపు శ్రీనివాసులు పొలం, **పడమర :** ఓ.వి. రోడ్డు, **ఉత్తరం :** పొలిమేర. ఈ భూమికి సంబంధించిన యావత్తు ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

డి.హెచ్.ఆర్. విలువ: **రూ.50,000/-**
అమీనా విలువ: **రూ.1,50,000/-**
మార్కెట్ విలువ: **రూ.6,21,000/-**

**వేలం తేది: 25-09-2023**

**వలేటి శ్రీధర నాయుడు**
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్
కందుకూరు - 523105
సెల్: **98494 59336**

**డాక్యుమెంట్ పోయినది**

**గాదంశెట్టి వంశీకృష్ణ** అను నాకు చెందిన **12573/2011** నెంబరు గల రిజిష్టర్డ్ ఒరిజినల్ డాక్యుమెంట్ **తే26-08-2023ది.** కావలి రైల్వే రోడ్డులోని జెరాక్స్ సెంటరుకు పోవుచుండగా ఈ డాక్యుమెంటు పోయినది. దొరికిన వారు నాకుచేర్చగలరు.

ఇట్లు
**గాదంశెట్టి వంశీకృష్ణ**
వాయునందన ప్రెస్ వీధి, కావలి
సెల్ : **83095 49260.**

**Before The Family Court : Nellore**
**I.A.No.796/2022**
**I.A.No. 193/2021**
**F.C.O.P.No.281/2014**

**Jangam Venkata Surendra** - Petitioner
Vs
**Machavaram Penchala Srilakshmi Bhargavi** - Respondent

**Notice To Respondent**

**Machavaram Penchala Srilakshmi Bhargavi,** W/o **Venkata Surendra,** Residing in Door No.25-3-1252, Pragathi Nagar, Podalakur Road, Nellore.

పై నెంబరు కేసులో పిటిషనరు మీమీద పై వారి కోర్టులో I.A.No. 193/2021 పిటిషన్ రెస్టోరు చేయమని దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం **తేది: 13-9-2023** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**పి.శ్రీనివాసులు రెడ్డి**
పిటిషనరు తరపు న్యాయవాది, నెల్లూరు.